
www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 ఫిబ్రవరి 2024





'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి-నెల్లూరు: ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనంగా రూ.26 వేలు అందజేయాలని ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఆ యూనియన్ నాయకులు తాడేపల్లి ప్రాంతంలోని సిఆర్‌డి కార్యాలయంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ స్పందిస్తూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర యూనియన్ అధ్యక్షులు ఎం పరంధామయ్య ప్రధాన కార్యదర్శి బి నరసింహులు కోశాధికారి ఎస్‌కె ఖాదర్ బాషా మునయ్య,ఆది శేఖర్ కుమార్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

2024 ఎన్నికల బడాయి బడ్జెట్..!

కేంద్ర ప్రభుత్వం 2024 ఎన్నికలకు మధ్యంతర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అంతా వెలిగిపోతొందంటూ ఊదరగొట్టారు. ఏం చేస్తారో చెప్పకుండా, అంతా చేశామని, ప్రజలు సంతోషంగా ఉన్నారంటూ ప్రకటించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అంతా బడాయి కనిపించింది. పేదలు, మహిళలు, యువకులు, అన్నదాతలు శక్తి వంతంగా తయారయ్యారని చేసిన ప్రకటనతో ప్రజల్లో నవ్వుకుంటున్నారు. కేంద్ర బడ్జెట్‌లో జిల్లాకు ఏమాత్రం ప్రయోజనం కలగలేదు. రైల్వే ప్రాజెక్టుల ఊసేలేదు. పరిశ్రమలకు ప్రోత్సాహం లని చెప్పినా,ఉన్న పరిశ్రమలు వెళ్లిపోతున్నాయి..

- ◆ఓట్ల దండకాలకు నానా తిప్పలు
- ◆ప్రజలు సంతోషంతో వెలిగిపోతున్నారని ప్రచారం
- ◆జిల్లాకు మొండి చేయి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోకసభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ పరిశీలించిన వారు నవ్వుకుంటున్నారు. జిల్లాకు ఒక్క ప్రాజెక్టు, పైసా ఇచ్చినట్లు ఎక్కడా కనిపించలేదు. నెల్లూరు ప్రధాన రైల్వేస్టేషన్ ఆధునికీకరణ సాగుతోంది, నడికుడి-శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్‌కు నిధులు కేటాయింపులు జరగలేదు. ఒక్క పైసా ఇవ్వకపోగా అంతా చేసేశామని, ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పడమే విచిత్రం. విశాఖ రైల్వే జోన్ వస్తే ఏ మేరకు ప్రయోజనం ఉంటుందో చూడాలి. మధ్య తరగతిని ఇళ్ల నిర్మాణం చేపడుతామని చెప్పారు. పిఎం ఆవాస్ యోజన కింద రూ.2 కోట్లు ఇళ్ల నిర్మాణం చేస్తామని ప్రకటించారు. ప్రస్తుతం





రైల్వేల బోగి నిర్వహణ అధ్వానంగా ఉంది. దీనిని వందేభారత్ బోగిల్లా మార్పుతామని చెప్పారు. ఆశాలు, అంగన్‌వాడీలకు ఆయుష్మాన్ పథకం వర్తిస్తుందని, గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.86 వేల కోట్లు కేటాయించామని చెప్పారు. ఇందులో కూలీల పెంపు ఉంటుందా లేదా చూడాల్సి ఉంది. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయి, అందరి ఆదాయాలు రెట్టింపు అయ్యాయని ప్రకటించారు. కార్మికులు, చిన్న ఉద్యోగులు పెరుగుతోన్న ధరలతో జీవన ప్రమాణాలు రోజు రోజుకు పడిపోతున్నాయి. అప్పుల పాలవుతున్నారు. ఇలాంటి సమయంలో ఈ ప్రకటన పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయపు పన్ను విషయంలోనూ ఎలాంటి మార్పు కనిపించలేదు. రూ.7 లక్షల వరకు ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేదని చెప్పారు. క్రీడా రంగంలో అనేక మార్పులు తెస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2015లో శంకుస్థాపన చేసిన నెల్లూరులోని క్రీడా గ్రామానికి నిధులు ఏ స్థాయిలో ఇచ్చారో చూడాలి. 240 కిలో మీటర్లు కొత్త రైల్వే లైన్ల నిర్మాణం సాగుతోందని ప్రకటించారు. జిల్లాలోని నడికుడి-శ్రీకాళహస్తి నూతన రైల్వే లైన్ విషయంలో ఎలాంటి ప్రకటన చేయలేదు. జనధన్ కింద రూ.34 లక్షల కోట్లు అందించామని చెబు తున్నా జిల్లాలో పెద్దగా ప్రయోజనం కలిగినట్లు కనిపించడం లేదు. 78 లక్షల మంది వీధి వ్యాపారులకు ఆర్థిక సాయం అందించామని ప్రకటించారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అంతా చేశామని, ప్రజలు సంతోషంగా ఉన్నారు. ఆదాయం పెరిగిం దని, వెలిగిపో తున్నారంటూ బడాయి చెప్పుకున్నట్లు కనిపిస్తోంది. ప్రజల జీవన విధానంలో పెద్దగా మార్పు కనిపించడం లేదు. కేవలం 2024 ఎన్నికల దృష్టిలో పెట్టుకొని గొప్పలు చెప్పినట్లు ఉందని తప్ప, జిల్లాకు ఒక్క పైసా ఉపయోగం కనిపించడంలేదు. రైల్వే ప్రాజెక్టులు, క్రీడా ప్రాజెక్టులు ఏ ఒక్కటీ కనిపించ లేదు. ఇదంతా ఎన్నికల కోసం ఆడినా మెగా డ్రామాలా కనిపిస్తోందని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

ఆర్థిక బకాయిలు చెల్లించాల్సిందే..!

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు - కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను చెల్లించకపోతే రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పితీరుతామని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఆర్థిక బకాయిల చెలించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో కోవూరు, బుచ్చి ప్రాంతీయ మండలాల నాయకులు, ఉపాధ్యాయులు హాజర య్యారు. రెండో రోజు దీక్షలను యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష; కార్యదర్శులు చలపతిశర్మ, వి.వి.శేషులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు సంబంధించిన ఆర్థిక బకాయిలు చెల్లించాలంటూ గడిచిన రెండు నెలల కాలం నుంచి పలు దపాలుగా పోరాటం చేసినా ప్రభుత్వం నుంచి స్పందన లేదన్నారు. విధిలేని పక్షంలో ఉపాధ్యాయులు రిలే నిరాహార దీక్షలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. ఉపాధ్యా యులు తమకు సంబంధించిన ఆర్థిక సమస్యలను పరిష్కరిం చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి ఉదాసీనంగా వ్యవహరిం చారన్నారు. పిఆర్‌సి, డిఎ, సరెండర్ లీవు తదితర అంశాలకు సంబంధించిన నగదు, గడిచిన రెండేళు ్లగా ప్రభుత్వం చెల్లించలేదన్నారు. ఇక ఎపిజిఎల్ఐ, జడ్‌పిపిఈ ప్రభుత్వ వెబ్‌సైట్లను సైతం ఈ ప్రభుత్వం మూసివేసి దుర్మార్గంగా వ్యవహరి స్తుందన్నారు. యుటిఎఫ్ జిల్లా నాయకులు మస్తానయ్య మాట్లాడుతూ ఉపాధ్యా యులకు పెన్షన్ సైతం ఈ ప్రభుత్వం సకాలంలో అందజేయడం లేదన్నారు. యుటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి కె.పరంధామయ్య మాట్లాడారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు కె.నాగిరెడ్డి, కె.భారతి, ఎస్‌కె ఖాజావల్లి, కెవి.శ్రావణ్‌కుమార్, ఎన్ .మధుసూధనరావు, కోశాధికారి ఎ.మురళీధర్‌రావు, ఉపాధ్యక్షులు ఎం.సి అచ్చయ్య, పూర్వ రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి, రాష్ట్ర కౌన్సిలర్లు డి.రమాదేవి, కుటుంబ సంక్షేమ కోశాధికారి ఎస్‌కె జమీర్ అహ్మద్,సభ్యులు గోపాల కృష్ణ, కోవూరు, బుచ్చి ప్రాంతీయ మండలాల నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసప్రసాద్, సిహెచ్ మాలకొండయ్య, ఆర్.శైలజ, ఆర్ .శీనయ్య, విశ్వనాథ్, రమణకుమార్, రవిచంద్ర,ఎస్.బాబు, గోపి, సోమయ్య , గంగాధర్ ఉన్నారు.



దీక్షలు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కందుకూరు : ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు కందుకూరు మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని గురువారం కలిశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలను తెలియజేశారు. ప్రధానంగా పిఎఫ్ సమస్య ఉందని పిఎఫ్ డ్రా చేసుకోవడానికి అనేక అడ్డంకులు వస్తున్నాయని, అనారోగ్యాలు, పిల్లల చదువులు, హాస్పటల్ ఖర్చులకోసం డబ్బులు తీసుకోవటానికి అనేక టెక్నికల్ సమస్యలు వస్తున్నవి వాటిని పరిష్కారం చేయాలని కోరారు. ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు సిఐటియు ఎస్‌ఎ గౌస్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు దార్ల శేషమ్మ , ఎద్దు కొండమ్మ, డి ఎం రాయుడు పాల్గొన్నారు. కందుకూరు పురపాలక సంఘంకి నూతనంగా వచ్చిన కమిషనర్ కృష్ణారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ప్రజా సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. కందుకూరు పురపాలక సంఘంలోని పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కమిషనర్‌ను కలిసినవారిలో ఎఏడీ మాజీ అధ్యక్షుడు గేరాచిరంజీవి, దమ్మ చక్ర ఫౌండేషన్ వ్యవస్థాపకులు గాండ్లహరిప్రసాద్ వున్నారు. అంబేద్కర్ వ్యక్తిత్వం తెలియజేసే శీల శిఖరం పుస్తకం బహుకరించారు.



మైనారిటీలకు రాజ్యసభ సీటు కేటాయించాలి

ప్రజాశక్తి-కందుకూరు:త్వరలో వైసిపి పక్షాన రాజ్యసభలో ఎంపిక చేయనున్న మూడు రాజ్యసభ సీట్లలో ముస్లిం మైనార్టీ వర్గాలకు రాజ్యసభ కేటాయించాలని వక్ఫ్‌బోర్డు జిల్లా సభ్యులు ఎస్‌కె సందాని బాషా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోరారు. నిరంతరం ముస్లిం మైనార్టీలు వైసిపికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారని, ఈ నేపథ్యంలో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్య తస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ఇంతవరకు రాజ్యసభ సీటు లభించని ముస్లిం మైనార్టీలకు రాజ్యసభ సీటు కేటాయించాలని కోరారు.

వసతి గృహాల విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :ప్రభుత్వ బి.సి బాలుర వసతి గృహాల విద్యార్థులకు శ్రీ వివేక డిగ్రీ కళాశాలలో ప్రేరణ , పున:శ్చరణ శిక్షణ తరగతులు గురువారం నిర్వహించారు. ఈ తరగతులకు ముఖ్య అతిథులుగా కందుకూరు సహాయ బి.సి సంక్షేమ అధికారి బి. తేజవతి, బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు, వివేక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ బాల భాస్కర్ , ప్రిన్సిపల్ అబ్బూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడారు. విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం కషి చేయాలన్నారు. విద్యార్థులకు పరీక్షల పట్ల భయం లేకుండా పరీక్షలు ఎలా రాయానేదానిపై సైకాలజిస్ట్ జి కృష్ణ వివరించారు. వసతి గహ సంక్షేమాధికారులు రత్నాకర్, కే.రమేష్,కె రత్నకర్. రవి కుమార్, బి చలపతిరావు ,జి. తిరుపతిరావు , కషాను, జైనాబి, సుమంత్ పాల్గొన్నారు.



పటిష్టంగా కులగణన సర్వే

తోటపల్లిగూడూరు :సమర్థవంతంగా కులగణన ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ అధికారి సుష్మితా రెడ్డి సూచించారు. గురువారం ఆమె మండలంలోని వరిగొండ బిట్-1, తోటప ల్లిగూడూరు సచివాలయాల్లో కులగణన నమోదు ప్రక్రియను పరిశీలించారు. సుష్మితా రెడ్డి మాట్లాడు తూ జనవరి 19వ తేదీ నుంచి కులగణన ప్రక్రియ ప్రారంభమైం దన్నారు. కులగణన సర్వే క్షేత్ర స్థాయిలో పూర్తి చేయాల్సి ఉంటుందని డిపిఒ స్పష్టం చేశారు. విస్తరణా ధికా రి నారాయణ రెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఎంఎల్ఏ శ్రీధర్‌రెడ్డికి సన్మానం

నెల్లూరు అర్బన్ : వైసిపి సీనియర్ నేత, ప్రస్తుతం నెల్లూరు నగర కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహ రావు గురువారం ఉదయం రూరల్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఎంఎల్ఏ కార్యాలయంలో కలిశారు. చాట్ల నరసింహ రావు వారి కుమారుడు చాట్ల రాజేష్ ఎంఎల్ఏ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని సన్మానించారు. ఈ సందరభంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చాట్ల నరసింహ రావును టిడిపిలో చేరాలని ఆహ్వానించారు. దీనిపై నరసింహ రావు అంగీకరించారు.

ఎంఎల్ఏ కుటుంబ సభ్యుల ప్రచారం

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ :రూరల్ నియోజకవర్గంలోని 23వ డివిజన్, పడారుపల్లిలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , సతీమణి కోటంరెడ్డి సుజితమ్మ, కుమార్తెలు హైందవి, వైష్ణవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికలో టిడిపిని ఆదరించాలని, చంద్రబాబు నాయుడుకు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్ధించారు.

'ఉపాధి' పనులపై సామాజిక తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు : 2022- 23 సంవత్సరానికి గాను కందుకూరు మండల పరిధిలోని 19 పంచాయితీల్లో జరిగిన ఉపాధి పనులు ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్ మండల స్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం ఉపాధి కార్యాలయం ఆవరణంలో గురువారం జరిగింది. డ్వామా పిడి వెంకట్రావు మాట్లాడుతూ ఉపాధి పనులను సక్రమంగా నిర్వహించాలని అది కారులను, సిబ్బందిని ఆదేశించారు. పలు రకాల రికార్డులలో లోటు పాటు లను గుర్తించారు. ఆయా గ్రామా లలో క్షేత్ర సహ యకుల నుంచి నగదును తిరిగి వసూలు చేయాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల ను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని అని చెప్పారు. ఆయా రికార్డులను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఎంపి పి ఇంటూరి సుశీల,ఇన్చార్జి, ఏపిడి మదుల, ఏ పివో ఎల్.వి.సుజాత, పి ఆర్ ఎఇ తిరపతి రెడ్డి పాల్గొన్నారు.



51వ డివిజన్‌లో 'నారాయణ' ప్రచారం

నెల్లూరు సిటీ :అధికారంలోకి రాగానే నిరుపేదలకు ఇల్లు ఇస్తామని, ప్రతీ మహిళ...తన సొంత ఇంట్లో...తన భర్త..పిల్లలతో కలిసి సంతోషంగా జీవించడమే లక్ష్యంగా టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ముందుకుసాగుతున్నారని మాజీ మంత్రి, నగర టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. బాబు ష్యూరిటీ – భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా నగరంలోని 51వ డివిజన్ పరిధిలోని మధుర స్వీట్స్...నక్కలోళ్ళ సెంటర్ , బోసుబొమ్మ తదితర ప్రాంతాల్లో కార్యకర్తలతో కలిసి గురువారం నారాయణ ప్రచారం నిర్వహించారు. మాజీ జెడ్‌పిటిసి విజేత రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి ఉన్నారు.

9న నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

నెల్లూరు : ఈ నెల 9వ తేదిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమంలో ఏడాది వయస్సు నుంచి 19 సంవత్సరాల వయస్సు మధ్య ఉన్న పిల్లలందరికీ వైద్యులు నిర్దేశించిన మోతాదులో ఆల్‌బెండజోల్ ట్యాబెలెట్ మింగించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. గురువారం నగరంలోని డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో, స్పెషలిస్టు వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. డిపిఎంఒ డాక్టరు రమేష్ మాట్లాడుతూమాట్లాడారు. డెమో బి.శ్రీనివాసరావు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో బద్దిపూడి గ్రామానికి చెందిన విష్ణు అనే వ్యక్తి దగ్గర ఉన్న 19 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. ఓ వ్యక్తి దగ్గర నుంచి 22 మద్యం బాటిళ్లను సిఐబీవీ సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసిన స్వాధీ నం చేసుకున్నారు.వారిద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

భారీగా నగదు పట్టివేత

రూ. 7.23 కోట్లు సీజ్



నగదు వివరాలు వెల్లడిస్తున్న నగర, రూరల్ డిఎస్‌పిలు

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో ఎన్నికల హడావుడి ప్రారంభమైన నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు చేసే ప్రయత్నాల్లో నగదు పంపిణీ వ్యవహారాన్ని కట్టడి చేసేందుకు ఎన్నికల సంఘం సూచనల మేరకు ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు పోలీసు సిబ్బంది నగరంలో వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో కొందరు బంగారు వ్యాపారం చేసే వారు ప్రయాణికుల అవతారం ఎత్తి ప్రభుత్వానికి పన్ను రూపంలో కట్టాల్సిన మొత్తాన్ని చెల్లించకుండా అధిక మొత్తంలో నగదును ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలిస్తున్న 15 మంది వద్ద నుంచి రూ. రూ. 7 కోట్ల 23 లక్షల 50 వేలు నగదును పోలీసులు సీజ్ చేసినట్లు నగర, రూరల్ డిఎస్‌పిలు డి.శ్రీనివాసుల రెడ్డి, పి. వీరాంజనేయరెడ్డి పేర్కొన్నారు. గురువారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగర డిఎస్‌పి డి.శ్రీనివాసులరెడ్డి వివరాలు వెల్లడించారు. రాజమండ్రి, కాకినాడ ప్రాంతానికి చెందిన బంగారు వ్యాపారస్తులమని చెప్పుకుంటున్న 12 వద్ద నుంచి ఎటువంటి ఆధారాలు లేకుండా (బిల్లులు, కాగితాలు) తీసుకెళ్తున్న రూ.5.83 కోట్ల నగదును స్వాధీనం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో అను మానాస్పదంలో తిరుగుతున్న 8 మందిని పోలీసులు విచారణ చేపట్టగా చెన్నయ్ ప్రాంతంలో బంగారు కొనుగోలు చేసేందుకు వెళ్తున్నట్లు తెలిపారన్నారు. రైల్వే స్టేషన్ తూర్పు వైపు ఉన్న గేటు వద్ద ఉన్న మరో నలుగురు తీసుకెళ్తున్న బ్యాగులను తనిఖీ చేయగా వారి వద్ద ఎటువంటి రశీదులు లేకుండా నగదు తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. నరసారావుపేట ప్రాంతానికి చెందిన బంగారు వ్యాపారస్తులని గుర్తించి రూ. 1 కోటి 40 లక్షల 50 వేలు నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేకుండా ఉండటాన్ని గుర్తించి సీజ్ చేశారు. ఆ ముగ్గురు ఒక ప్రయివేట్ ట్రావెల్స్ బస్సులో పాండిచ్చేరీప్రాంతానికి ప్రయాణిస్తున్నట్లు గ గుర్తించారు. వారిని వెంకటాచలం టోల్ ప్లాజా ప్రాంతంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో గుర్తించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు మొత్తాన్ని ఆదాయపన్ను అధికారులకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో నవాబుపేట పోలీసు స్టేషన్ సిఐ ఎం.బాబీ, ఎస్ఐ బి.శివప్రకాష్, వెంకటాచలం సిఐ అంకమ్మరావు, సిబ్బంది కె.శ్రీనివాసులు, ఎస్. సురేంద్రబాబు, జి.వి.రత్నం, బి.మోహన్‌బాబు, ఎం.వేణు, జి.మస్తాన్, మోహన్‌కృష్ణ, ఎస్ఎంఎ ఫిరోజ్, రఫీ,వినయ్, శ్రీనిజ, ప్రభాకర్, పి.రాజారామ్, శ్రీహరి, సుబ్బారావు, పెంచలయ్య, జి.శ్రీనివాసులు ఉన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలోని ప్రభగిరి పట్నం గ్రామంలో గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వివిధ అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. తొలుత ఆయన రూ. 43.50 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించారు. డ్రైన్లను ప్రారం భించారు. అనంతరం ఆయన పొదలకూరు పట్టణంలోని అగచాట్ల పురంలో జరిగిన హజరత్ ఖాదర్ వలీ గంధ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తహశీల్దార్ వీర వసంతరావు, ఎంపిడిఒ నగేష్ కుమారి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జి. గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎం. శేఖర్ ఉన్నారు.

నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 1వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్‌లోని ప్రాంతాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఆ ప్రాంత నాయకుల సహకారంతో అనేక అభివద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు ఎంపి అదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. గురువారం ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి 1వ డివిజన్ నారాయణ రెడ్డిపేటలో 75 లక్షల రూపాయల నిధులతో అభివద్ధి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నగరం మేయర్ పొట్లూరి స్రవంతి జయవర్ధన్, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేటర్లు జానా నాగరాజ్ గౌడ్, పి రామ్మోహన్ యాదవ్, నూనె మల్లికార్జున యాదవ్, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు వాల్మేటి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.



పొదలకూరులో..



మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు

లెనిన్ స్ఫూర్తితో పోరాటాలు : సిపిఎం

ప్రజాశక్తి-నెల్లూరు : లెనిన్ స్ఫూర్తితో కార్మికవర్గ సమస్యలపై పోరాటాలు చేయాలని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు పేర్కొన్నారు. పడుగుపాడు వద్దనున్న సుందరయ్య భవన్‌లో గురువారం లెనిన్ శత వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. గురువారం రైల్వే గూడ్స్ షెడ్ హమాలీ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సిపిఎం నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగాసిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు హాజరై మాట్లడారు. ప్రపంచంలో కార్మిక వర్గ విముక్తి సోషలిజంతో సాధ్యమని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని ఆచరణలో రష్యాలో సోషలిస్టు వ్యవస్థ నెలకొల్పి రుజువు చేసి ప్రపంచ కార్మిక వర్గ ఉద్యమానికి వేగుచుక్కలా నిలిచిన మహనీయుడు కామ్రేడ్ లెనిన్ మహాశయుడన్నారు. కేవలం ఆర్థిక పోరాటాలకే పరిమితం కాకుండా పెట్టుబడిదారీ వ్యవస్థ నిర్మూలనకై జరిగే రాజకీయ పోరాటాలలో కార్మిక వర్గం రాజకీయ చైతన్యం పొంది భాగస్వాములు కావలసిన ఆవశ్యకతను తెలియజెప్పిన ఘనత లెనిన్‌దని కొనియాడారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరరావు, పి.సూర్య నారాయణ, రైల్వే గూడ్స్ షెడ్ నాయకులు వెంకటరత్నం మరియు కార్మికులు పాల్గొన్నారు.



విద్యతోనే రాణింపు

నెల్లూరు :ప్రతి విద్యారి ఉన్నత శిఖరాలకు ఎదిగేందుకు విద్య చాలా అవసరం అని మోటివేటర్ డాక్టర్ వి సురేష్ బాబు,డాక్టర్ కాలేషా బాషాలు తెలిపారు. గురువారం నగరంలో రంగనాయకులపేట లోని పిఎంఆర్ మున్సిపల్ హైస్కూల్లో ఆవాజ్ మైనారిటీ డెవలప్మెంట్ ఫోరమ్ ఆధ్వర్యంలో 9, 10 తరగతి విద్యార్థులకు ఏర్పాటుచేసిన చదువుతో ఉన్నత శిఖరాలకు ఎదగడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మోటివేటర్ డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ కాలేషా, ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడారు. పి ఎమ్ ఆర్ నగర పాలక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకటేశ్వరరావు , సోషల్ టీచర్ ఖాజా మస్తాన్, మరో టీచర్ శరత్ కుమార్ తో పాటు ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ చాంద్ బాషా, నగర అధ్యక్ష కార్యదర్శులు షేక్ ఫయాజ్, షేక్ రియాజ్, నగర కమిటీ సభ్యులు షేక్ ఇమ్రాన్, షేక్ ఉస్మాన్, షేక్ అమాన్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు
నారా భువనేశ్వరి పరామర్శ
ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షలు అందజేత

ప్రజాశక్తి -గుడ్లూరు : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసి జైల్లో పెట్టిన సమయంలో మనస్తాపం చెంది మండలంలో మతి చెందిన ముగ్గురి కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శించారు. ఆమె గురువారం గుడ్లూరు చేరుకుని మతుల చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమని, టిడిపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే తమ కర్తవ్యమని భువనేశ్వరి తెలిపారు. తొలుత గుడ్లూరులో ఉన్న వైకుంఠపురానికి చెందిన కర్పూరపు సుబ్రహ్మణ్యం ఎన్టీఆర్ ట్రస్ట్ భవనం దగ్గర ఉన్న పువ్వాడి చిన్న వెంకయ్య గృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. భువనేశ్వరి రాక సందర్భంగా అభిమానులు తెలుగుదేశం కార్యకర్తలు భువనేశ్వరికి ఘన స్వాగతం పలికారు. భువనేశ్వర్‌ను చూసేందుకు వందలాది మంది మహిళలు రహదారులకు ఇరువైపులా నిలుచుని తిలకించారు వారికి ఆమె అభివాదం తెలిపారు. అనంతరం మండలంలోని దారకానిపాడు గ్రామానికి చేరుకొని దగ్గుమాటి వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మొత్తం ముగ్గురు కుటుంబాలకు రూ. 3 లక్షల చొప్పున రూ. 9 లక్షలను చెక్కుల రూపంలో అందజేశారు. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు టిడిపి ఇన్‌ఛార్జి బి విజయ్ కుమార్, కందుకూరు టిడిపి మాజీ శాసనసభ్యులు దివి శివరాం, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు జొన్నలగడ్డ రమణమ్మ, నాయ కులు వెనిగర్ల నాగరాజు తెలుగు యువత నాయకులు చెన్నారెడ్డి మహేష్ టిడిపి మండల బీసీ నాయకులు ఆ మేకపోతుల రాఘవయ్య ఉన్నారు.



చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి

జనసేన ఇంటింటి ప్రచారం

నెల్లూరు అర్బన్ : నెల్లూరు నగర ప్రజలు వైసిపి ప్రభుత్వంపై విరక్తి చెంది ఉన్నారని, 2024 ఎన్నికల్లో జనసేన, టిడిపి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని నెల్లూరు జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మను క్రాంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబుతో కలిసి నగరంలోని 51వ డివిజన్‌లో సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ ప్రాంతం నుంచి జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు.

7న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కందుకూరు : కళాశాల విద్యా శాఖ ఉత్తర్వుల మేరకు కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2023-24 విద్యాసంవత్సరంనకు ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుకు ఈనెల 7న 10.00 ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ రవి కుమార్ తెలిపారు. కెమిస్ట్రీ-1 పోస్టుకు ఆసక్తి , అర్హత కలిగిన అభ్య ర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు తీసుకుని 7 ఉదయం 10 గం. లకు కళా శాలలో హాజరు హాజరు కావాలని కోరారు. కనీస అర్హత- సంబంధిత సబ్జెక్టులో పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గంట బోధనకు రూ 400 చొప్పున, నెలకు రూ28,000 గరిష్ఠంగా వేతనాన్ని చెల్లించనున్నట్లు తెలిపారు.

ఎస్ఐ నాగబాబుపై చర్యలు తీసుకోవాలి : ఎంఆర్‌పిఎస్

నెల్లూరు :గత ఏడాది సైదాపురం పిఎస్‌లో ఆకాష్‌రామ్ లాకప్‌డెత్‌కు కారణమైన ఎస్ఐ నాగబాబు, కానిస్టేబుల్ వీరభద్రంపై చర్యలు తీసుకోవాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ భవన్‌లో ఆకాష్ రామ్ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కష్ణ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగలు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వడ్లపల్లి ఈశ్వర్ మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగపట్ల సింహాద్రి ఉన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై అవగాహన

నెల్లూరు :స్థానిక 10,11,14 డివిజన్ల పరిధిలోని సచివాలయాల్లో జిల్లా డిస్టిక్ లెప్రసి ఎయిడ్స్ అండ్ టీబి ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కె ఖాదరవల్లి ఆధ్వర్యంలో స్పర్శ లెప్రసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా లెప్రసీ వ్యాధి లక్షణాలను, చికిత్సను పూర్తిగా వివరించారు. 14వ డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సమీరా,ఏపిఎంఒ రమణారెడ్డి ఉన్నారు.

ఎంఎల్ఏ నల్లపురెడ్డి శిలాఫలకాలకే పరిమితం

ప్రజాశక్తి-ఇందుకూరుపేట


శిలాఫలకాలకే ఎంఎల్ఏ ప్రసన్న కుమార్ రెడ్డి పరిమితమని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మైపాడు గ్రామంలో ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకొని, తమ ప్రభుత్వం ఏర్పాటుతో ప్రజలకు జరగబోయే సంక్షేమం గురించి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డిని శిలాఫలకాల ఎమ్మెల్యేగా ఆయన పేర్కొన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డికి శిలాఫలకాలు వేయడం తప్ప పనులు పూర్తి చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రజలను మభ్య పెట్టేందుకే శిలాఫలకాల డ్రామాలాడుతున్నారన్నారు.ఎమ్మెల్యే శిలాఫలకాలు వేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం తప్ప అభివృద్ధి పనులు చేయలేదన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటుతో నియోజకవర్గంలోని పెండింగ్‌లోని సమస్యలన్నింటినీ తాము పూర్తి చేస్తామన్నారు. మైపాడు టూరిజం అభివృద్ధిపై వైసిపి ప్రభుత్వం సారించలేదన్నారు. తాము టూరిజం డెవలప్మెంట్ పై దృష్టి సారిస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, జిల్లా పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, బీసీ సెల్ నేత గంపల అనిల్, లెనిన్, గుండాల కష్ణారెడ్డి, జనార్దన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టిడిపి నాయకులు దినేష్‌రెడ్డి

అభివృద్ధిని చూసి మాట్లాడాలి:ఎంఎల్ఏ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వంలో గ్రామస్థాయి నుంచి జరుగుతున్న అభివృద్ధిని చూసి మాట్లాడాలే కానీ ఎవరో రాసిచ్చింది చదివి ఆరోపణలు చేయడం సమంజసం కాదని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.గురువారం ఆత్మకూరు మండలం, కనుపూరుపల్లి గ్రామంలో విజయభేరి యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మాణాలు పూర్తి చేసుకున్న సైడ్ డ్రైనులను ప్రారంభోత్సవాలు నిర్వహించారు. సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం విజయభేరియాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సహకారంతో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులను, ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించేందుకే విజయభేరియాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతేకాక రాబోయే రోజుల్లో ఆయా గ్రామాలకు చేసే అభివృద్ధి పనులను వారికి తెలియచేస్తున్నామన్నారు.గ్రామంలో ప్రతి ఒక్క కుటుంబానికి అందిన సంక్షేమం, గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులతో పాటు రాబోయే రోజుల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు తెలిపిన మౌలిక సదుపాయాలను ఏ విధంగా కల్పిస్తామో బోర్డులు సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీని ద్వారా ప్రజలందరికి తమ గ్రామంలో రాబోయే రోజుల్లో జరిగే అభివృద్ధి గురించి పూర్తిగా అవగాహన లభిస్తుందని పేర్కొన్నారు.కనుపూరుపల్లి గ్రామానికి ఇప్పటి వరకు సంక్షేమాభివృద్ధి కోసం జగనన్న రూ.5.25కోట్లు నిధులు అందచేశారని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా రూ.12 లక్షలు, ఎన్ఆర్ జీఎస్ ద్వారా మరో రూ.2లక్షలు అభివృద్ధి పనుల కోసం అందచేసినట్లు వివరించారు. రెవెన్యూ సమస్యలను తెలిసిన వారి సమస్యలు పరిష్కారమైనట్లు వివరించారు.ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు ఎవరో స్క్రిప్ట్ రాసి ఇస్తే చదివేసి వెళ్లిపోయేదని, క్షేత్రస్థాయిలో తెలుసుకుని ఆయనేమి మాట్లాడలేదని, ఇలాంటి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. 175కు 175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించి ప్రజలే జగనన్నకు బహుమానంగా అందచేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ సిహెచ్ ఆదిశయ్య, డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, ప్రణీత్, సానా వేణుగోపాల్ రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, సర్పంచ్ రాఘగోర్ల ఆది లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంఎల్ఏ విక్రమ్‌రెడ్డి

బాలికలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-కావలి

స్పర్శల్లోని తేడాలను కనిపెట్టలేని చిన్నారులు కామాంధుల దుర్మార్గాలకు బలైపోతున్నారని వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని "కావలి సోషల్ రిఫార్మర్స్" తెలియజెశారు.అభంశుభం తెలియని చిన్నారులపై కామాంధుల కళ్లుపడుతున్నాయన్నారు..ఈతప్పు జరగకుండా ఉండాలంటే మన పిల్లలకు ఏది "గుడ్ టచ్", ఏది "బ్యాడ్ టచ్" అన్నది తప్పక తెలుసుకోవాలని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం ప్రిన్సిపల్ ఎస్. సంధ్య రాణి అన్నారు. పట్టణంలోని ముసునూరులో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయం ప్రాంగణంలో "కావలి సోషల్ రిఫార్మర్స్" సారథ్యంలో ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్, మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థినులకు "గుడ్ టచ్" "బ్యాడ్ టచ్" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాలికవిద్యాలయం ఉపాధ్యాయురాలు బి.హెప్సి సైమన్ మాట్లాడుతూ తాకకూడని చోట ఎవరైనా తడిమితే భయపడకుండా 'డోంట్ టచ్ మీ' అని గట్టిగా అరవాలి! ఆహారాన్ని ఆశపెట్టే ఎక్కువ మంది కామాంధులు పిల్లలను అపహరించడం జరుగుతుందని, వారిని నిర్జన ప్రదేశానికి తీసుకెళ్లడం వల్ల పిల్లలు అపాయానికి గురవుతున్నారన్నారు. ఇలాంటి మాటలను నమ్మొద్దని ,పిల్లలకు ఆ విషయాన్ని అర్థమయ్యేలా చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని బి.హెప్సి సైమన్ విద్యార్థినిలకు అవగాహన కల్పించారు, ది పూర్ పీపుల్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు చేవూరు చిన్న మాట్లాడుతూ అన్నింటి కన్నా ముఖ్యంగా పిల్లలు ఏ విషయాన్నైనా ఉపాధ్యాయులకు స్నేహంగా చెప్పుకునే వాతావరణాన్ని ఇంట్లో తల్లిదండ్రులతోనే కాకుండా పాఠశాలలో చూడాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సంధ్యారాణి

పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి

సున్నంవారి చింతల, తిరుమలాపురం మెయిన్ పాఠశాలలను మండల విద్యాధికారి షేక్ మస్తాన్ వలి తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి తెలుగు, ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం లోని పాఠ్యఅంశాలు గురించి చర్చించి విద్యార్థులలో ఇంకా నేర్చుకోవాలనే తపన,ఉత్సాహం కనిపించింది. వారిలో ప్రశ్నించే గుణాన్ని పెంచినట్లయితే బాగుంటుందని వారి స్థాయికి వచ్చి వారితో మమేకమైతే ఉపాధ్యాయులుగా మనం కూడా ఇంకా నేర్చుకోవాలని, నేర్పించాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు పలు సూచనలు చేశారు. చదువు కంటే ముందుగా విద్యార్థులకు మంచి క్రమశిక్షణను నేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి 2 తోట శ్రీనివాసులు ప్రాథమికోన్నత పాఠశాల పుల్లయ్యపల్లి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి వారీ తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థులతో మమేకమై ప్రతిరోజూ విద్యార్థులు క్రమం తప్పకుండా సమయానికి పాఠశాలకు హాజరుకావాలన్నారు. ప్రతిరోజూ యూనిఫామ్, బూట్లు ధరించి రావాలని, ప్రార్థన సమయానికి పాఠశాలలకు వచ్చి ప్రార్థనలో పాల్గొనాలన్నారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూట ఇంటి వద్ద చదువుకొని హోంవర్క్‌లు పూర్తి చేయాలన్నారు. ఈ విధమైన క్రమశిక్షణ నియమాలు పాటిస్తే చదువులో మీరు కొంత వెనుకబడి ఉన్నప్పటికీ క్రమంగా ఉన్నత శిఖరాలకు చేరుకోగలరని తెలియజేశారు.


మాట్లాడుతున్న విద్యాధికారి షేక్ మస్తాన్‌వలీ


బాధితరాలి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న నారా భువనేశ్వరి

మహిళలకు రక్షణ టిడిపి పాలనలోనే

ప్రజాశక్తి-కొండాపురం

మహిళలకు రక్షణ టిడిపి ప్రభుత్వంలోనే ఉందని తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. బుధవారం ఆమె మండలంలోని కొమ్మి పంచాయతీలో న్యాయం గెలిచింది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అరెస్టు సమయంలో మనస్థాపనతో మతి చెందిన తాటిపర్తి సుధాకర్ కుటుంబాన్ని ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మతుని భార్య వెంగమ్మతో మాట్లాడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని మరోసారి కుటుంబానికి మూడు లక్షల రూపాయలు చెక్కును ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ రానున్న ఎన్నికల్లో ప్రవేశపెట్టనున్న మేనిఫెస్టోను వివరించారు. అందరూ కలిసికట్టుగా పార్టీకి అండగా ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, పిల్లలకు అమ్మకి వందనం కార్యక్రమం కింద చదువుకున్న ప్రతి ఒక్కరికీ 15000 రూపాయలు అందజేస్తారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బీసీ, మైనార్టీలకు ఎప్పుడు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు.కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి, ఉదయగిరి శాసనసభ్యుడు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యుడు బొల్లినేని వెంకట రామారావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, మండల కన్వీనర్ మార్నేని ఓంకారం, చెరుకూరి వెంకటాద్రి, కష్ణయ్య, చాగంటి కష్ణ, గంజం రాఘవేంద్రరావు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4న అతి తక్కువ ఖర్చుతో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

నియోజకవర్గంలోని ప్రజలందరికీ అణువుగా అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందజేయడం జరుగుతుందని జన విజ్ఞాన వేదిక మండల శాఖ నాయకులు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.4వ తేదీ డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో ప్రతి రెండు వారాలకు ఒకసారి పేద మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. షుగర్, బిపి, వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. పట్టణంలోని శ్రీ షిరిడీ సాయిరాం కళాశాల, ఆత్మకూరు ప్రాంగణంలో ఉదయం 7 గంటల నుంచి నిర్వహించబడును. సభ్యులందరికీ తెలియపరిచారు. సభ్యులందరూ వారి పరిసర ప్రాంతాల్లో గల బీపీ, షుగర్ వ్యాధులతో బాధపడు వారికి తెలియజేయాలని కోరారు.

పలుచోట్ల ఎంపిడిఒలు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల నూతన ఎంపీడీఓ మనోహర్ రాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు.త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా మర్రిపాడు ఎంపీడీఓ నాగమణి ప్రకాశం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లో ఏఓగా విధులు నిర్వహిస్తూ ఎన్నికలు విధుల్లో భాగంగా బదిలీ పై వచ్చామన్నారు. మండలంలో సమస్యలను తెలుసుకొని పరిష్కరిం చేందుకు కషి చేస్తామన్నారు.ఆయనకు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

ప్రజాశక్తి-కొండాపురం

నూతన ఎంపీడీఓగా డాక్టర్ పి.సుజాత గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో ప్రకాశం జిల్లా కొత్తపట్నంలో విధులు నిర్వహిస్తూ బదిలీపై కొండాపురంలో ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న బ్రహ్మయ్య చిత్తూరుకు బదిలీపై వెళ్లారు. మండల ప్రజలకు అందుబాటుగా ఉంటూ తన బాధ్యతలను నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా మండల కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆమెకు పుష్ప గురుత్వం ఇచ్చి అభినందించారు.

ప్రజాశక్తి-కొడవలూరు

మండల పరిషత్ అభివద్ధి అధికారిగా పి ప్రద్యుమ్న కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఒంగోలు జిల్లా పర్చూరు ఎంపీడీఓగా పని చేస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు. ఇక్కడ ఎంపీడీఓ గా పని చేస్తున్న పి.సుబ్రహ్మణ్యం టంగుటూరు ఎంపీడీఓ గా బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ ప్రద్యుమ్న కుమార్ డేవిడ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-కావలి

సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణం రోటరీ క్లబ్‌లో గురువారం రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, ప్రముఖ వ్యాపార వేత్త వేలూరు జయచంద్ర నాయుడు పూర్తి సహకారంతో 50 మంది నిరుద్యోగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణా తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో దాత ప్రముఖ వ్యాపారవేత్త వేలూరు జయచంద్రనాయుడు, సంయుక్త సేవా సంస్థ సభ్యులు ఎం.అజిత్ బాబు, ఎంవిఎన్ ప్రసాద్ రావు, నేలటూరి శివప్రసాద్ రెడ్డి, షేక్ ఖాదర్ బాషాలు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ,నైస్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ నిర్వాహకులు వెంకారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేటి దాతవేలూరు జయచంద్ర నాయుడు మాట్లా డుతూ నిరుద్యోగులకు కంప్యూ టర్ శిక్షణ నేర్చుకుంటే తద్వారా వారు ఏ రంగంలోనైనా పని చేసుకోవడానికి అవకాశం ఉంటుం దన్నారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్నవేలూరు జయచంద్ర

కమిషనర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డిని ఆత్మకూరు మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన షేక్ ఫజులుల్లా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి క్యాంపు కార్యాలయంలోని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు అవసరమైన అభివద్ధి, సంక్షేమానికి తమ పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యేను ఈ సందర్భంగా కమిషనర్ కోరారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని, తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, తాగునీరు, పారిశుధ్యం తదితర విషయాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ఆయన వెంట ఆర్ఐ ఖాసీం తదితరులున్నారు.


ఎంఎల్‌ను కలిసిన కమిషనర్


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంగయ్య

కార్మికురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఇర్లపాడులో బుధవారం మతి చెందిన మిడ్డే మీల్స్ కార్మికురాలు సుభాషిణి కుటుంబాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు శ్యామలమ్మ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి వెంట మధ్యాహ్న భోజన కార్మికులు రాములమ్మ, జమిలా, మల్లేశ్వరి, దస్తగిరమ్మ, రమణమ్మ, సంపూర్ణ, రత్నమ్మలు ఉన్నారు.


ఫైలాన్‌ను పరిశీలిస్తున్న భువనేశ్వరి

ఫైలాన్‌ను సందర్శించిన నారా భువనేశ్వరి

ప్రజాశక్తి కావలి - రూరల్

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం వద్ద నారా లోకేష్ యువ గళం పాదయాత్ర ద్వారా రెండువేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్కడ కొత్తపల్లి తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు వేల కిలోమీటర్ల మైలురాయి, ఫైలాన్ ను గురువారం కొండాపురం మండలం, కొమ్మిలో నిజం గెలవాలి కార్యక్రమం సందర్భంగా వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అక్కడి నుండి కొత్తపల్లి మీదుగా నెల్లూరుకు పోతూ యువ గళం పాదయాత్ర ద్వారా నారా లోకేష్ ఆవిష్కరించిన 2000 కిలోమీటర్ల మైలురాయిని, ఫైలాన్ ను సందర్శించారు. నారా భువనేశ్వరి కొత్తపల్లి గ్రామానికి వస్తున్న సంగతి తెలిసిన చుట్టుపక్కల గ్రామాల మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్వరలో మంచి రోజులు వస్తాయని ఈ సైకో పోతాడని సైకిల్ పాలన వస్తుందన్నారు. మంచి పాలన అందించే నాయకుడు మన ముఖ్యమంత్రి అవుతాడని గట్టి నమ్మకంతో మనమందరం త్వరలో జరగబోయే ఎన్నికల్లో పని చేయాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతి బాబురావు, గుత్తికొండ కిషోర్, మార్కండేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ అలేఖ్య, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గుండ్లపల్లి శ్రీదేవి, చలంచర్ల టిడిపి నాయకులు సునీల్, కొత్తపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నిరాశపరచిన 'డిఎస్‌సి'

ప్రజాశక్తి-కోవూరు

డిఎస్ సి నోటిఫికేషన్‌లో అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని ఎ. పి.ప్రైమరీ టీచర్స్ అధ్యక్షులు అసోసియేషన్(అప్తా) బచ్చు డేవిడ్ చిన్న బాబు, ప్రధాన కార్యదర్శికంచర్ల మధుసూదన రావులు తెలిపారు. పట్టణంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో 6,100 ఉపాధ్యాయ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వం తీర్మానించినందుకు అప్తా సంఘం హర్షం ప్రకటిన్నామని, కానీ ఎన్నో పోరాటాలతో రద్దయిన అప్రెంటిస్ విధానాన్ని తిరిగి అమలు చేస్తామని ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు.

గత ఐదు సంవత్సరాలు గా వై.ఎస్.ఆర్ ప్రభుత్వం మెగా డి.ఎస్.సిని ప్రకటిస్తారని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న నిరుద్యోగ సోదరుల ఆశల పై నీరు చల్లినట్లుగా ఈ డి ఎస్.సి నోటిఫికేషన్ ఉందని వారు తమ బాధను వ్యక్తం చేశారు. కేంద్రం మన రాష్ట్రం లో 50వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో ప్రకటిస్తే రాష్ట్రప్రభుత్వం 6,100 పోస్టులు ప్రకటించడం నిరుద్యోగులకు నిరాశ కలిగించే విషయం అని వారు పత్రికలకు తెలిపారు. అంతే కాకుండా ఉపాధ్యాయ పోస్టులు లా మిగతా ఉద్యోగాలకూ అప్రెంటిస్ విధానాన్ని ప్రకటిస్తారా అని వారు ప్రశ్నించారు.ఈ కేబినేట్ సమావేశంలో ఐఆర్ ప్రకటిస్తారేమో అని ఆశగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు నిరాశ ఎదురైందని తెలిపారు.

చేనేత కార్మికుల సమావేశం

ప్రజాశక్తి-సంగం

స్థానిక చౌడేశ్వరి దేవి ఆలయం వద్ద చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ జిల్లా కన్వీనర్ బుదవరపు బాలాజీ చేనేత కార్మికులతో సమావేశం నిర్వహించారు.4వ తేదీ ఆదివారం నెల్లూరు డిజిపి కళ్యాణ మండపం లో జరిగే చేనేత కులాల విజయభేరీ సభను చేనేత కార్మికులు విజయవంతం చేయాలని కోరారు.అనంతరం విజయభేరీ సభ కరపత్రాలు విడుదల చేశారు.పలువురు చేనేత కార్మికులను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు.ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.చేనేత కార్మికుల దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరారు.చేనేత వస్త్రాలకు విదేశీ మార్కెట్ ను ప్రభుత్వాల సాయంతో రాష్ట్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో చేనేత ఐక్య వేదిక కమిటీ నాయకులు గోపాల్, సురేష్, మల్లికార్జున, సుబ్బారావు, రవి పాల్గొన్నారు.

జిల్లా జట్టు ఎంపిక

ప్రజాశక్తి-కొడవలూరు: మండలంలోని గండవరం జెడ్పి హైస్కూల్లో అండర్ -14 రగ్బీ జిల్లా జట్టుకు గురువారం ఎంపిక చేశారు. ఈ జట్టుకు ఎస్.కె ఫిరోజ్ సిహెచ్ జితేంద్ర సిహెచ్ మోక్షజ్ఞ, నరసింహ, సుధీర్, దినేష్, వెంకటరమణలు ఎంపి కయ్యారు. వీరికి క్రీడా ప్రతిభ ఆధారంగా రగ్బీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి జి శ్రావణ్ కుమార్ పోతురాజు రమేష్ ఎంపిక చేశారు జిల్లా జట్టుకు ఎంపికైన వీరు ఈ నెల రెండో తేదీ నుంచి నాలుగో తేదీ దాకా విశాఖపట్నం భీమిలిలో జరుగు 9వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలలో జిల్లా జట్టు నుంచి పాల్గొంటారు.

లేఅవుట్ పరిశీలన

ప్రజాశక్తి-సంగం:స్థానిక గురుకుల పాఠశాల ఎదురుగా 273 సర్వే నంబర్‌లోని ఓ ప్రైవేట్ లేఅవుట్‌ను ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా పరిశీలించారు. లే అవుట్ పై ఇటీవల పిట్టు రేణుకా రెడ్డి అనే వ్యక్తి స్పందనలో ఫిర్యాదు చేశారు.స్పందన ఫిర్యాదు మేరకు ఆమె తనిఖీ చేసి లేఅవుట్ కి సంబంధించి రికార్డులు పరిశీలించారు.పూర్తి నివేదికను పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో రేషన్ వాహనాన్ని తనిఖీ చేసి సరుకుల పంపిణీ తీరు గురించి లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సరుకులను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ నాగరాజు, సర్వేయర్ శాంత కుమారి పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-సంగం:స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ నాగరాజును సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఎన్నికల బదిలీలలో భాగంగా సంగం నుంచి బాపట్లకి బదిలీ అయిన సందర్భంగా ఆయన్ను కార్యాలయ సిబ్బంది, ప్రజలు శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సంగం తహశీల్దార్ గా ఆయన చేసిన సేవలను సిబ్బంది కొనియాడారు. ఈసందర్భంగా తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ తాను పనిచేస్తున్న సమయంలో తనకు సహకరించిన సిబ్బందికి ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్యాన్ని అందిస్తూ భరోసానివ్వడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని చేజర్ల ఎంపీపీ తూమాటి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నూతనంగా మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులను చేజర్ల ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ కోసం వాలంటీర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అందరి ఆరోగ్యమే లక్ష్యంగా జగనన్న సురక్ష క్యాంపు ద్వారా ప్రతి ఇంటిని జల్లెడ బట్టి ఆ ఇంట్లో ఎవరైతే అనారోగ్యంగా ఉన్నారో వారందరినీ గుర్తించి ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకంలో కార్పొరేట్ హాస్పిటల్ లో చికిత్స అందించడంతోపాటు ఉచితంగా మందులు అందజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్న ముఖ్యమంత్రిగా ప్రతి ఒక్కరి ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలియజేశారు. యువ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి బాటలో పయనిస్తూ నియోజకవర్గాన్ని అని రంగాల్లో ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఓ విజయ లలిత, ఎక్స్ ఎంపీపీ అన్నలూరు శ్రీనివాసులు నాయుడు, వైసిపి నాయకులు తెల్ల శేఖర్ రెడ్డి, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఎఎన్ఎం లక్ష్మీనారాయణ, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు ఆత్మకూరుకు నారా భువనేశ్వరి రాక

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీ మణి, నారా భువనేశ్వరి రెండవ తేదీ శుక్రవారం ఆత్మకూరు కు విచ్చేయుచున్నారు . ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అల్లీపురంలో నారా చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన సమయంలో టీవీ చూస్తూ గుండెపోటుకు గురై మతి చెందిన కముజుల వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించనున్నారు. నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అరెస్టును తట్టుకోలేక అసువులు బాసిన వారి కుటుంబాలను భువనేశ్వరి పరామర్శిస్తూ ఆ కుటుంబాలకు తమ వంతుగా 3 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్న విషయం విదితమే ఈ నేపథ్యంలో అల్లీపురంలో కూడా వెంకటేశ్వర్లు రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి పులిమి శైలజా రెడ్డి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చెరుకూరు పద్మావతమ్మ ముందుగా కుటుంబాన్ని ఎవరు పరామర్శించి నారా భువనేశ్వరి పర్యటించడం గురించి వారికి వివరించారు.

3న గంధమహోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని నందవరంలోని శ్రీశ్రీ హజరత్ సయ్యద్ నజర్ - ఏ- ఆలం షాహిద్ బాబా వారి 233వ గంధమహోత్సవం ఫిబ్రవరి 3న జరుపను న్నట్లు నిర్వాహకులు తెలిపారు. 4వ తేదీ తెల్లవారు జామున గంధం శ్రీ హజరత్ సయ్యద్ అజీజుల్లాషా (గురువర్యులు) వారి ఒకటవ కుమారులు సయ్యద్ కరిముల్లా, వారి గహం నుంచి పకీర్ల జల్సాలు మేళతాల నడుమ గ్రామ పుర వీధుల్లో ఊరేగింపుగా సాగి తిరిగి దర్గా వద్దకు చేరుకుని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు ఉంటాయన్నారు. అనంతరం గంధ ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.గంధ మహోత్సవం సందర్భంగా దర్గా దర్శనానికి వచ్చే భక్తులకు దర్గా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

గ్రామ జలసంఘం కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి-ఉదయగిరి:జలజీవన్ మిషన్ కింద గ్రామ జల సంఘం కమిటీలు ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రనాథ్ తెలిపారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో ఏర్పాటుచేసిన గ్రామ సచివాలయ సిబ్బంది పొదుపు మహిళలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద పంచాయతీ కార్యదర్శి, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌తో పాటు తొమ్మిది మంది పొదుపు సభ్యులతో సంఘం ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలుంటుందన్నారు. కార్యక్ర మంలో వైఎస్ఆర్ క్రాంతి పథకం ఎపిఎం ఖాజా రంతుల్లా సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న భూశాశ్వత హక్కుపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

మండల పరిధిలోని వెంగళరావు నగర్‌లో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకం పై తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రతి రైతూ తమ భూమి వివరాలను సంబంధిత రెవెన్యూ, సచివాలయ సిబ్బందికి అందించా లన్నారు. భూ సర్వేకి ప్రజల సహకారం అందిస్తే సమగ్రంగా భూ సర్వే చేపట్టేందుకు కషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతయ్య సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి

: నూతనంగా ఎంపికైన అంగన్వాడీలకు ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పచ్చవ లావణ్య నియామక పత్రాలు అందజేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఇటీవల ఉదయగిరి, సీతారాంపురం మండలాల్లోని ఖాళీగా ఉన్న 2 అంగన్వాడీ కార్యకర్తలు, 3 సహాయకురాలు పోస్టులను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా వారికి విధులు నిర్వహించేందుకు ఎంపికైన అభ్యర్థులు నియముక పత్రాలను అందజేశామని నియమితులైన వారు బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని కోరారు.

3న వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమం

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నాలుగో విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమం శనివారం జరగనున్నట్లు వెలుగు కార్యాలయం ఎపిఎం వైనారూత్ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు , ప్రజా ప్రతినిధులు, అధికారులు పొదుపు మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవ ంతం చేయాలని పిలుపునిచ్చారు.